StudentBounty.com

UNIVERSITY OF CAMBRIDGE INTERNATIONAL EXAMINATIONS
General Certificate of Education Advanced Level

**TELUGU** **9690/04**

Paper 4 Texts **October/November 2007**

**2 hours 30 minutes**

Additional Materials: Answer Booklet/Paper

*1897957303*

**READ THESE INSTRUCTIONS FIRST**

If you have been given an Answer Booklet, follow the instructions on the front cover of the Booklet.
Write your Centre number, candidate number and name on all the work you hand in.
Write in dark blue or black pen.
Do not use staples, paper clips, highlighters, glue or correction fluid.

Answer any **three** questions, each on a different text. You must choose one from Section 1, one from Section 2 and one other.
Write your answers in **Telugu** on the separate answer paper provided.
Dictionaries are **not** permitted.
You may take unannotated set texts into the examination.
You should write between 500 and 600 words for each answer.
You are advised to divide your time equally between your answers.

At the end of the examination, fasten all your work securely together.
All questions in this paper carry equal marks.

**ఈ సూచనలను ముందుగా చదవండి.**

మీకిచ్చిన ప్రత్యుత్తర పత్రంలోని ముఖపత్రం మీది సూచనలను పాటించండి.

నిర్దేశించినస్థలాల్లో మీ ప్రత్యుత్తరపత్రాలన్నిటిమీద మీపేరు, కేంద్రం సంఖ్య, అభ్యర్థి సంఖ్య రాసి నింపండి.

ముదురు నీలం లేదా నలుపురంగు సిరాకలాలనే వాడండి.

స్టేపిల్సు, పేపరు క్లిప్పులు, హైలైటర్లు, గ్లూ లేదా చెరుపుడు ద్రవాలు వాడకండి.

**మొదటి విభాగంలో** ఒక ప్రశ్నను, **రెండోవిభాగంలో** ఒక ప్రశ్నను, రెండువిభాగాలనుండి మరొక ప్రశ్నను, వేర్వేరుపాఠ్యాలకు చెందినవాటిని ఎన్నుకొని, మొత్తం **మూడు** ప్రశ్నలకు జవాబులు రాయండి.

విడిగా అందించిన ప్రత్యుత్తర పత్రంలో మీ జవాబులను **తెలుగులో** రాయండి.

పదకోశాలకు అనుమతి **లేదు**.

వాఖ్యావివరణరహితాలైన పాఠ్యగ్రంథాలను అభ్యర్థులు పరీక్షాశాలకు తెచ్చుకోవచ్చును.

మీరు రాసే ప్రతి జవాబు 500 పదాలకు తగ్గకుండా, 600 పదాలకు మించకుండా ఉండాలి.

ఇచ్చిన కాలవ్యవధిని అన్ని ప్రశ్నలకు సమంగా విభజించుకొని జవాబులు రాయండి.

పరీక్షకాగానే ప్రత్యుత్తర పత్రాలన్నిటినీ ఒకటిగా గుదికూర్చి కట్టండి.

ఈ ప్రశ్నాపత్రంలో ప్రశ్నలన్నిటికీ గుణములు సమానము.

This document consists of **5** printed pages and **3** blank pages.

SP (NH/SP) T32443/2
© UCLES 2007

UNIVERSITY *of* CAMBRIDGE
International Examinations

**[Turn over**

www.StudentBounty.com
---Homework Help & Pastpapers---

StudentBounty.com



## విభాగం 1

కింది ప్రశ్నలలో (అ) **లేదా** (ఆ) అనే వాటిలో ఏదో **ఒక ప్రశ్నకే** జవాబు రాయండి.

1 **నన్నెచోడుఁడు,** రతీమన్మథ సంవాదము.

వ. అని పరమేశ్వరు నెఱింగించి తన్ను భంగించుచున్న రతిం గనుంగొని,

ఉ. "ఏ నలరమ్ము లొడ్డఁ బరమేశ్వరుచిత్తము గౌరిచిత్తమున్
దాన కఱంగి కూడు; మఱి దానికి సందియ మేల? వెండియున్
బూనెద మూఁడులోకములఁ బుట్టనిపూనికి వారిమేనులన్
మానుగఁ గూర్తు నొక్కటిగ మార్గణ కౌశలభావ మేర్పడన్.

గీ. జగములెల్లను నాయాజ్ఞ మిగులకునికిఁ
గనియు వినియు నెఱుంగుదు వనజనేత్రి !
యింతభయమునుఁ బొంద నీ కేల మది భు
జంగభూషణు నొక పోటుగొంగఁ జేసి."

వ. అని మనసిజుండు మీఁదులేక పలికిన విని రతి పరమేశ్వరు
మాహాత్మ్యంబు దలంచి వెండియు నిట్లనియె.

**(అ)** ప్రశ్న :

ఈ పాఠ్యంలో వర్ణితమైన మన్మథుని మనోనిశ్చయం ఎట్టిదో విశదీకరించండి ? [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

"పూనెద మూఁడులోకములఁ బుట్టనిపూనికి" అని మన్మథుడు అనడం వెనుకగల కథాసందర్భాన్ని వివరించి, దాని ఫలితమేమైందో విశదీకరించండి. [25]

www.StudentBounty.com
---Homework Help & Pastpapers---

StudentBounty.com



2 **పాల్కురికి సోమనాథకవి,** నందీశ్వరుఁడు బసవేశ్వరుఁడుగా జన్మించుట.

కొడుకులు లేమికిఁ గడు దుఃఖి యగుచు
వెడనోము లన్నియు వేసర నోమి
యాద్యులు వొత్తంబులందెల్ల వెదకి
"హృద్యంబుగా నందికేశ్వరునోము
కామ్యార్థసిద్ధికిఁ గారణం" బనుచు
సమ్యగ్వ్రతస్థితి సతికిఁ జెప్పటయు
నమ్మహాత్ములు సెప్పినట్లుగా గుడికి
నిమ్ములఁ జని నందికేశ్వరుఁ జూచి
సర్వాంగములు ధర సంధిల్ల మ్రొక్కి
'సర్వజ్ఞ నందికేశ్వర! దయాంభోధి!'
యంచుఁ బ్రస్తుతి చేసి యతిభక్తి మ్రొక్కి
యంచితవ్రతచర్య లాచరింపుచును

**(అ)** ప్రశ్న :

ఇందులో వర్ణితమైన కథాసందర్భాన్ని మీ పాఠ్యం ఆధారంగా విశదీకరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

"నందికేశ్వరునోము కామ్యార్థ సిద్ధికిఁగారణంబు" - ఈ వాక్యంలో చెప్పబడ్డ నోమును గురించీ, కామ్యార్థసిద్ధిని గురించి రాయండి. [25]

www.StudentBounty.com
---Homework Help & Pastpapers---

StudentBounty.com

**3** **శ్రీశ్రీ**, భిక్షువర్షీయసి

“ఆ అవ్వే మరణిస్తే
ఆ పాపం ఎవ్వరి”దని
వెఱ్ఱిగాలి ప్రశ్నిస్తూ
వెళ్ళిపోయింది !

ఎముక ముక్క కొరుక్కుంటు
ఏమీ అనలేదు కుక్క!
ఒక ఈగను పడవేసుకు
తొందరగా తొలగె తొండ!

క్రమ్మె చిమ్మచీకట్లూ,
దుమ్మురేగె నంతలోన.
“ఇది నా పాపం కా”దనె
ఎగిరి వచ్చి ఎంగిలాకు!

**(అ)** ప్రశ్న :
మహాప్రస్థానంలోని ఈ కవితాఖండికలో శ్రీశ్రీ వర్ణించిన వాస్తవికతను విశదీకరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న :
“ ‘మహాప్రస్థానం’లో నేను చేసినదంతా సామాజిక రుగ్మతను నిదానించడం మాత్రమే” - అనిన శ్రీశ్రీ వ్యాఖ్యను వివరించండి. [25]

www.StudentBounty.com
---Homework Help & Pastpapers---

StudentBounty.com

## విభాగం 2

4 **(అ) ప్రశ్న : కేతు విశ్వనాథరెడ్డి,** ఖడ్గాలు - కాటుకపిట్టలు [

"కాటుకపిట్టలు కలిసేసోట పట్టంగడితే అంతా బంగారేనంట" - ఈ వాక్యంలో వ్యక్తమయ్యే కథను గురించి రాయండి.

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

"పరిశోధనలో యాదృచ్ఛికాల ప్రమేయం తక్కువ కాదు" - ఈ వాక్యం ఆధారంగా ఖడ్గాలు - కాటుకపిట్టలు కథను పరిశీలించండి.

5 **(అ) ప్రశ్న : కొడవటిగంటి కుటుంబరావు,** చదువు [25]

సుందరం పాత్ర ఈ నవలలో కీలకపాత్ర - వివరించండి.

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

సామాజిక జీవిత చిత్రణకు చదువు నవలలోగల ప్రాధాన్యమెట్టిది ?

6 **(అ) ప్రశ్న : ఇందిరాపార్థసారథి,** కథ చెప్పిన నిజం [25]

ఈ నాటికలో కథ చెప్పిన నిజమేమిటి?

**లేదా**

**(ఆ)** ప్రశ్న :

జోగప్ప పాత్రను చిత్రించండి.

www.StudentBounty.com
---Homework Help & Pastpapers---

**BLANK PAGE**

StudentBounty.com

www.StudentBounty.com
---Homework Help & Pastpapers---

**BLANK PAGE**

StudentBounty.com

www.StudentBounty.com
---Homework Help & Pastpapers---

**BLANK PAGE**

StudentBounty.com

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (UCLES) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

University of Cambridge International Examinations is part of the Cambridge Assessment Group. Cambridge Assessment is the brand name of University of

www.StudentBounty.com
---Homework Help & Pastpapers---